RNI NO .TGTEL/25/A4366

**ఆ ఒక్క ఓటు...తొర్రూరులో కాంగ్రెస్‌కు జీవం**



ఎర్రబెల్లి కన్నీటి పర్యంత

3 లో


# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387


PUBLISHED: TELANGANA    సంపుటి : 01    సంచిక :74    బుధవారం 18ఫిబ్రవరి 2026    ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్    పేజీలు: 08    వెల :05/-

# గ్లోబల్ వ్యాక్సిన్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా హైదరాబాద్: రేవంత్ రెడ్డి




న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 23 సంవత్సరాల క్రితం బయో ఏషియా ప్రారంభమైనప్పుడు, హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ ,సాఫ్ట్‌వేర్ నగరం అన్న గుర్తింపు ఉండేదని కానీ ఇప్పుడు గ్లోబల్ వ్యాక్సిన్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్?గా మారిందన్నారు. మంగళవారం హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరుగుతున్న బయో ఆసియా సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. దూరదృష్టి గల నాయకత్వం, స్పష్టమైన విధానాలు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఈ బలాల ఆధారంగా హైదరాబాద్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు, పరిశోధన, డిజైన్‌లో విశిష్టతకు ప్రపంచ కేంద్రంగా ఎదిగిందన్నారు. . గత రెండు సంవత్సరాల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు.

మా సక్సెస్ కు నిదర్శనం ఇదే:

కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించామని సీఎం చెప్పారు. జీనోమ్ వ్యాలీని విస్తరించాం. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు "వన్-బయో"ను ప్రారంభించామన్నారు. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేశామని, అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామన్నారు. ఇది సాధారణ అభివృద్ధి కాదని ఇది దృఢమైన విజన్ ఫలితమేనన్నారు. మా సక్సెస్‌కు బయోఏషియా-2026 ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు.

## రెండు కోట్ల బీమా కోసం కుట్ర

- స్నేహం పేరుతో నమ్మక ద్రోహం
- రోడ్డు ప్రమాదంగా హత్యాయత్నం
- స్థానికుల అప్రమత్తతతో బయటపడిన ప్లాన్
- బీమా మోసాలపై పోలీసుల హెచ్చరిక




న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): డబ్బు మనుషులను ఎంతకైనా తెగిస్తుందని నిరూపించే ఘటన ఇది. అనాథ యువకుడిపై రెండు కోట్లు బీమా చేయించి, ఆ డబ్బును కాజేయడానికి అతడిని హతమార్చేందుకు పథకం వేసిన ఇద్దరు వ్యక్తులు.. చివరకు పోలీసులకు చిక్కారు. సారపాకలోని ఐటీసీ పీఎస్పీడీలో గతంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేసిన యశ్వంత్ అనే యువకుడికి తల్లిదండ్రులు లేరు.

## మంత్రి వివేక్ కాన్వాయ్‌పై రాళ్లు, చెప్పుల దాడి





## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు వైసీపీ పట్టు.. మండలి వాయిదా




## భక్తి పేరుతో వికృత రీల్స్ సీపీ సజ్జనార్ ఆగ్రహం




## కొడుకు మరణాన్ని తట్టుకోలేక తల్లిదండ్రుల ఆత్మహత్య





## మక్కల్ నీధి మయ్యం పార్టీకి 'బ్యాటరీ టార్చ్' గుర్తు కేటాయింపు




## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భారీగా గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్ట్




## ప్రైవేట్ జాగలకూ కంచెలు వేస్తారా? అది ప్రభుత్వ స్థలమని మీరెట్ల నిర్ధారిస్తారు?




# మున్సి'పోల్స్'తో అధికార పార్టీలో జోష్

## మరో 'స్థానిక' యుద్ధానికి సై..!



- మరో స్థానిక ఎన్నికలకు వ్యూహరచన
- కోర్ అర్బన్ కార్పొరేషన్లపై దృష్టి
- బడ్జెట్ సెషన్ - పరీక్షలతో షెడ్యూల్ ఆలోచన
- ఏప్రిల్ తర్వాతే ఎన్నికల ప్రక్రియ?
- జీహెచ్ఎంసీ పునర్విభజనపై రాజకీయ లెక్కలు
- ఎంపీటీసీ, జెడ్పీటీసీల్లో 90% లక్ష్యం
- కేబినెట్ సమావేశంతో త్వరలో క్లారిటీ

**న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్):**

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో భారీ విజయం సాధించి మంచి ఊపులో కనిపిస్తున్న అధికార పార్టీ మరో ఎన్నిక నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ముందుగా కోర్ అర్బన్ ఏరియాలోని 3 కార్పొరేషన్ల (జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ)కు ఎన్నికలు నిర్వహించడమా? లేకపోతే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లడమా? అని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఏ ఎన్నికను ముందు నిర్వహిస్తే రాజకీయంగా ఉపయోగపడుతుంది? అని పలు కోణాల్లోనూ ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ప్రాథమిక స్థాయిలో చర్చలు జరిగాయని, ఈ నెలాఖరులోపు క్లారిటీ వస్తుందని మంత్రులు అంచనా వేస్తున్నారు.

మిగతాది 2 లో

## కరీంనగర్ జిల్లాలో దారుణం

- కన్న కొడుకును హతమార్చిన తండ్రి
- మద్యం వల్ల తరచూ గొడవలు
- నిద్రలోనే దారుణ హత్య
- పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగింపు
- కేసు నమోదు-దర్యాప్తు కొనసాగింపు




## ఎంబీబీఎస్ విద్యార్థినిని హత్య మృతదేహంపై పైశాచికం

- క్షుద్రపూజలు చేసిన సహచర విద్యార్థి!
- మధ్య ప్రదేశ్ లో షాకింగ్ ఘటన
- ఇండోర్ లో ఎంబీబీఎస్ విద్యార్థిని హత్య
- మృతదేహంపై పైశాచికం
- క్షుద్రపూజలు చేసిన నిందితుడు
- లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు




# తెలంగాణలో మరోసారి ఫలించిన సీఎం రేవంత్ వ్యూహం

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): అత్యధిక మున్సిపల్?చైర్మన్, మేయర్ స్థానాలను దక్కించుకోవడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణుల్లో జోష్ నెలకొన్నది. తాము అంచనా వేసినదానికంటే ఎక్కువగానే సీట్లను సాధించామని చెబుతున్నారు. సర్వేల అంచనాలను తలకిందులు చేస్తూ 90కి పైగా చైర్మన్, మేయర్ స్థానాలను కైవసం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్?గౌడ్, మంత్రులు సమిష్టిగా పనిచేయడంతో మెరుగైన ఫలితాలు సాధించామని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిజామాబాద్‌లో ఎంఐఎం సహకరించడంతో మేయర్ పీఠం దక్కించుకున్నామని కాంగ్రెస్ నేతలు చెప్తున్నారు. కరీంనగర్‌లో ఓట్లు ఎక్కువ పార్టీలకు చీలడంతో ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయని, లేదంటే మేయర్ ఫలితం మరో విధంగా ఉండేదని విశ్లేషిస్తున్నారు. మొత్తంగా తాజా ఫలితాలతో హస్తం శ్రేణుల్లో ఫుల్ జోష్ నెలకొన్నది.

ఎప్పటికప్పుడు సీఎం దిశానిర్దేశం: సీఎం రేవంత్ అమెరికా పర్యటనలో ఉన్నప్పటికీ మున్సిపల్ ఎన్నికలపై




అక్కడి నుంచే జూమ్ మీటింగ్‌తో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించారు. అంతకుముందే ఖమ్మం, పాలమూరు, ఆదిలాబాద్ జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేశారు. కేడర్‌కు, నాయకులకు పార్టీ లక్ష్యాన్ని స్పష్టంగా వివరించారు. దీంతో కేడర్ పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి పని చేయడంతో కాంగ్రెస్ మంచి ఫలితాలను సాధించింది. సర్పంచ్ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను గుర్తించి అవి మళ్లీ జరగకుండా సీఎం పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఏదేమైనా గెలిచి తీరాలని పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులకు ఆదేశాలు జారీ చేయడంతో వారు సైతం క్షేత్రస్థాయికి వెళ్లి మరింత అప్రమత్తంగా వ్యవహరించారు.

# ఓబులాపురం మైనింగ్ కేసు..

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఓబులాపురం మైనింగ్ కంపెనీ అక్రమ మైనింగ్ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసు నుంచి తనను విముక్తి చేయాలని ఆమె దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను దేశ అత్యున్నత న్యాయస్థాయం సుప్రీంకోర్టు కొట్టివేసింది. గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ, ఆమె విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది.




హైకోర్టు తీర్పును సమర్థించిన ధర్మాసనం.. ఐఏఎస్ శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను ఇదివరకే తెలంగాణ హైకోర్టు తిరస్కరించిన విషయం తెలిసందే. కానీ కోర్టు తీర్పును సవాలు చేస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆమె డిశ్చార్జ్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోవడానికి ధర్మాసనం నిరాకరించింది. సీబీఐ సమర్పించిన ఆధారాలు ప్రాథమికంగా బలమైనవిగా ఉన్నాయని న్యాయస్థానం అభిప్రాయపడింది.

'క్యాప్టివ్' అనే పదాన్ని తొలగించారు.. గాలి జనార్దన్ రెడ్డికి చెందిన ఓఎంసీకి మైనింగ్ లీజులు కట్టబెట్టే క్రమంలో శ్రీలక్ష్మి అనేక అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో స్పష్టంగా పేర్కొంది.

# కరీంనగర్ జిల్లాలో దారుణం

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూరులో కన్న తండ్రే కుమారుడిని అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ (రాజా) మీడియాకు వెల్లడించారు. పోలీసులు తెలిపిన ఘటన వివరాలు.. నిందితుడు పురం కనకయ్య అనే వ్యక్తి తన కుమారుడైన శ్రీనివాస్ (35)ను హత్య చేశాడు. మృతుడు శ్రీనివాస్ నిత్యం మద్యం తాగి వచ్చి తండ్రిని వేధిస్తుండేవాడు.

పెళ్లి కాలేదన్న బాధతో పాటు, నిరంతరం గొడవలు పడుతుండటంతో కనకయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని అన్నారు. సోమవారం రాత్రి సమయంలో మళ్లీ తండ్రీ కొడుకుల మధ్య గొడవ జరిగింది. శ్రీనివాస్ నిద్రపోయిన తర్వాత, కనకయ్య పక్కనే ఉన్న ఒక బండరాయితో కుమారుడి తలపై బలంగా బాదాడు. దీంతో శ్రీనివాస్ అక్కడికక్కడే రక్తపు మడుగులో ప్రాణాలు విడిచాడు.

లొంగిపోయిన నిందితుడు: హత్య అనంతరం నిందితుడు కనకయ్య స్వయంగా మానకొండూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు.

## భక్తి పేరుతో వికృత రీల్స్-సీపీ సజ్జనార్ ఆగ్రహం

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కొంత మంది యువకులు భక్తి పేరుతో దేవుని ముందే మాదకద్రవ్యాలతో రీల్స్ చేయడంపై నగర సీపీ సజ్జనార్ వార్నింగ్ ఇచ్చారు. మహాశివరాత్రి పర్వదినం వేళ సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం కొందరు యువకులు చేస్తున్న వికృత చేష్టలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ.. పరమ పవిత్రమైన శివరాత్రి పూజల్లో దైవ ప్రసాదం పేరుతో మాదకద్రవ్యాలను ప్రదర్శిస్తూ రీల్స్ చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. భక్తికి, ముక్తికి సోపానమైన పండుగను ఇలాంటి ఉన్మాద చర్యలతో అపహాస్యం చేయడం సహించరానిదని ఆయన తన ట్వీట్‌లో స్పష్టం చేశారు.

కేవలం సాహసం చేశామని చెప్పుకోవడానికి, సోషల్ మీడియాలో ఫేమస్ అవ్వడం కోసం డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను ప్రచారం చేయడం తీవ్రమైన నేరమని సజ్జనార్ హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని, ఒక్కసారి ఈ చట్టం ప్రయోగిస్తే జీవితాంతం పశ్చాత్తాప పడాల్సి వస్తుందని యువతకు హితవు పలికారు. క్షణికానందం కోసం చేసే పనుల వల్ల బంగారు భవిష్యత్తును కటకటాల వెనుక బలిపెట్టుకోవద్దని ఆయన సూచించారు.

సోషల్ మీడియాను సృజనాత్మకతకు వేదికగా మార్చుకోవాలి తప్ప, వ్యసనాలకు వాకిలిగా మార్చుకోవద్దని సీపీ కోరారు. విలువలని వదిలి, రోడ్డున పడి చేసే ఇలాంటి రీల్స్ వల్ల కలిగే నష్టాన్ని గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. దేవుడిని, భక్తిని కించపరుస్తూ సమాజానికి ముప్పుగా పరిణమించే ఇలాంటి చర్యలను పోలీసులు ఏమాత్రం ఉపేక్షించబోరని, బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ గట్టిగా హెచ్చరించారు.

# ఎంబీఏ విద్యార్థినిని హత్య చేసి, మృతదేహంపై పైశాచికం

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): సహచర విద్యార్థిని దారుణంగా హత్య చేయడమే కాకుండా మృతదేహంపై పైశాచికానికి పాల్పడ్డారు. ఈ షాకింగ్ ఘటన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. 24 ఏళ్ల ఎంబీఏ విద్యార్థినిని తోటి విద్యార్థి హత్య చేశాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టగా.. ఈ కేసులో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. తన క్లాస్‌మేట్ అయిన యువతిని దారుణంగా హత్య చేసిన నిందితుడు, ఆ తర్వాత ఆమె మృతదేహంపై పైశాచికంగా ప్రవర్తించాడని పోలీసులు వెల్లడించారు.

హత్య అనంతరం మృతదేహంతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్న సమయంలో నిందితుడు క్షుద్రపూజలు కూడా చేసినట్లు విచారణలో తేలింది. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని మానసిక స్థితిని, నేరం చేసిన తీరును పరిశీలిస్తున్నారు. కేవలం హత్య చేయడమే కాకుండా, శవంపై అఘాయిత్యానికి పాల్పడటం, మంత్రవిద్యలు, క్షుద్ర పూజల వంటి చర్యలకు దిగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## కొడుకు మరణాన్ని తట్టుకోలేక తల్లిదండ్రుల ఆత్మహత్య

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కన్నకొడుకు రోడ్డుప్రమాదంలో చనిపోయాడన్న విషయాన్ని జీర్ణించుకోలేక దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ హృదయ విదారక ఘటన ఛత్తీస్ గఢ్ లోని జాంజ్ గిర్ – చంపా జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాకు చెందిన కృష్ణ పటేల్, రమాబాయి పటేల్ (47) దంపతులకు ఒక్కడే కుమారుడు. కొన్ని రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ కుమారుడు మరణించాడు. అప్పటి నుండి ఆ దంపతులు తీవ్ర మానసిక వేదనలో ఉన్నారు. ఫిబ్రవరి 16న తమ నివాసంలోని పెరట్లో ఉన్న చెట్టుకు చీరతో ఉరివేసుకుని ఇద్దరూ ప్రాణాలు విడిచారు.

సోమవారం (ఫిబ్రవరి 16) ఉదయం నుండి పటేల్ దంపతుల ఇంటి ప్రధాన ద్వారం లోపలి నుండి గడియ పెట్టి ఉండటం, ఇంట్లో ఎటువంటి కదలికలు లేకపోవడంతో పొరుగువారికి అనుమానం వచ్చింది. వారు ఎంత పిలిచినా లోపలి నుండి స్పందన లేకపోవడంతో కిటికీలోంచి చూడగా, పెరట్లో దంపతులిద్దరూ ఉరివేసుకుని కనిపించారు. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. తనిఖీల్లో పోలీసులకు ఒక వీడియో మెసేజ్, నాలుగు పేజీల సూసైడ్ నోట్ లభించాయి. తమకు రావాల్సిన ఇన్సూరెన్స్ (బీమా) సొమ్మును తన అన్నకు అందజేయాలని కృష్ణ పటేల్ ఆ వీడియోలో కోరారు. కుమారుడు లేని జీవితం తమకు భారంగా మారిందని, ఆ బాధను భరించలేకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనతో గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయింది. “కష్టకాలంలో వారికి సరైన మానసిక ధైర్యం అంది ఉంటే, ఇంతటి దారుణ నిర్ణయం తీసుకునేవారు కాదు” అని గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు.

## మక్కల్ నీధి మయ్యం పార్టీకి ‘బ్యాటరీ టార్చ్’ గుర్తు కేటాయింపు

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): సినీ నటుడు కమల్ హాసన్ తమిళనాడులో మక్కల్ నీధి మయ్యం పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. ఈ పార్టీ ప్రత్యక్షంగా త్వరలో జరగబోయే తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనుంది. 2026 పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కమల్ హాసన్ నేతృత్వంలోని మక్కల్ నీధి మయ్యం పార్టీకి భారత ఎన్నికల సంఘం ‘బ్యాటరీ టార్చ్’ గుర్తును కేటాయిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. గత ఎన్నికల్లో కూడా ఇదే గుర్తుపై పోటీ చేసిన ఎంఎన్ఎం, తాజాగా జరగనున్న ఎన్నికల్లోనూ తమ పాత గుర్తునే నిలుపుకోవడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ మేరకు పార్టీ అభ్యర్థులు పుదుచ్చేరిలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ గుర్తుపై పోటీ చేయనున్నారు.

గతంలో తమిళనాడులో కూడా ఈ గుర్తు పైనే పోటీ చేసిన కమల్ హాసన్ పార్టీ, పుదుచ్చేరిలో తన ఉనికిని చాటుకునేందుకు సిద్ధమవుతోంది. గుర్తు కేటాయింపు పూర్తవ్వడంతో ఇక ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఎన్నికల గుర్తు అనేది ఓటర్లలోకి పార్టీని బలంగా తీసుకెళ్లడానికి దోహదపడుతుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ‘టార్చ్’ గుర్తు ప్రజలకు సులభంగా గుర్తుంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భారీగా గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్ట్

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఢిల్లీ ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో భారీగా గంజాయి బయటపడింది. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఫ్లైట్ లో ప్రయాణికులను టెర్మినల్ 3 వద్ద తనిఖీ చేస్తుండగా.. ఇద్దరి ప్రవర్తనపై అధికారులకు అనుమానం కలిగింది. దీంతో వారి లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా.. భారీగా గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. అక్రమంగా తరలిస్తున్న 6 కిలోల అత్యంత ఖరీదైన గంజాయిని అధికారులు సీజ్ చేసినట్లు తెలుస్తోంది. వాటి విలువ సుమారు రూ.6 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు అంచనా వేశారు. బ్యాంకాక్ నుంచి పెద్దమొత్తంలో డ్రగ్స్ ను తరలించిన ఇద్దరిని అధికారులు అరెస్ట్ చేశారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టాన్స్ చట్టం కింద వారిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

వీరు కేవలం కొరియర్లుగా మాత్రమే పనిచేస్తున్నారా లేక ఏదైనా పెద్ద డ్రగ్స్ ముఠాతో వీరికి సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది. థాయ్‌లాండ్‌లో గంజాయి సాగు చట్టబద్ధం అయినప్పటి నుండి, అక్కడి నుండి భారత్‌కు డ్రగ్స్ అక్రమ రవాణా పెరుగుతోందని అధికారులు గుర్తించారు. దీనివల్ల బ్యాంకాక్ నుండి వచ్చే విమానాలపై కస్టమ్స్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. అయితే అక్కడ వైద్య అవసరాల నిమిత్తమే గంజాయి సాగును ప్రోత్సహిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ప్రైవేట్ జాగలకూ కంచెలు వేస్తారా? అది ప్రభుత్వ స్థలమని మీరెట్ల నిర్ధారిస్తారు?

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ప్రైవేట్ వ్యక్తుల స్వాధీనంలో ఉన్న భూములు, ఇండ్లకు అవి ప్రభుత్వ స్థలాలంటూ కంచె ఎలా వేస్తారని హైకోర్టు సోమవారం హైడ్రాను నిలదీసింది. ఏ ప్రాతిపదికన ప్రైవేట్ స్థలాన్ని ప్రభుత్వానిదని నిర్ణయించి కంచె వేస్తారని నిలదీసింది. కంచె వేయడానికి ముందు అనుసరిస్తున్న విధానమేమిటో వివరించాలని ఆదేశించింది. హైదరాబాద్ శివార్లలోని గండిపేటల 1600 చదరపు గజాల భూమి చుట్టూ ఉన్న కంచెను తొలగించాలని ఇచ్చిన ఆదేశాలను అమలు చేయరా? అని ప్రశ్నించింది. హైడ్రా అధికారులు కోర్టులకంటే ఉన్నతులమని భావిస్తున్నట్టు వ్యాఖ్యానించింది. ప్రైవేటు స్థలంలో సెప్టిక్ ట్యాంకుకు అడ్డంగా ఉన్న కంచెను తక్షణం తొలగించాలని, ప్రైవేటు స్థలంలో ఉన్న బోర్డును తొలగించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. తమ స్థలానికి, ఇంటికి చెందిన స్థలాల చుట్టూ హైడ్రా కంచె వేయడాన్ని సవాలు చేస్తూ హై కోర్టులో దాఖలైన పిటిషన్‌లపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ సోమవారం విచారణ చేపట్టారు. దీనిపై హైడ్రా తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులు పరిశీలించి, నోటీసులు జారీచేసి ప్రభుత్వ స్థలాలకు కంచె వేస్తున్నామని చెప్పారు. ప్రస్తుత కేసులో సెప్టిక్ ట్యాంకు, దాని పకనే ఉన్న ప్రభుత్వ భూమికి కంచె వేశామని, పిటిషనర్లకు చెందిన స్థలానికి వేయలేదని తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేస్తామని చెప్పగా.. న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ అన్నీ నిబంధనల ప్రకారం చేస్తే వి వరాలు సమర్పించడానికి గడువు ఎందుకు అని ప్రశ్నించారు. హైడ్రాకు వ్యతిరేకంగా దాదాపు 400కుపై పిటిషన్‌లు నమోదయ్యాయని, ఇందులో ఎన్నింటిలో కౌంటర్లు దాఖలు చేశారని ప్రశ్నించారు. ప్రైవేట్ స్థలంలో ఉన్న కంచెను రికార్డులు పరిశీలించి తొలగించాలని ఆదేశించారు. గత వారం ఇచ్చిన ఆదేశాలు అమలయ్యాయో లేదో చెప్పాలంటూ విచారణను వాయిదా వేశారు.

## తెలంగాణలో మరోసారి ఫలించిన సీఎం రేవంత్ వ్యూహం

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల ఫలితాల తర్వాత చైర్మన్, మేయర్ పీఠాల విషయంలోనూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో మరోసారి సమావేశమై చర్చించి అధిక స్థానాలు కైవసం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ ఆ దిశగా అందుబాటులో ఉన్న అవకాశాలన్నింటినీ వినియోగించుకుని సక్సెస్ అయింది. మొత్తంగా అధికార పార్టీ అత్యధిక స్థానాలను తన ఖాతాలో వేసుకున్నది. ఏడు కార్పొరేషన్‌లలో సీపీఐ, ఎంఐఎం సహకారంతో ఆరింటిలో పాగా వేయగలిగారు. స్పష్టమైన మెజార్టీ ఉన్న దగ్గర మినహా మిగిలిన చోట్ల స్థానాలను ప్రతిపక్షాలకు దక్కకుండా చేయడంలోనూ కొంతమేర సక్సెస్ అయ్యామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. పట్టణాల్లో ఎంఐఎం, బీజేపీ ప్రభావం గ్రామీణ ప్రాంతాల్లో కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేశారు. అయితే బీజేపీ ఓట్లు తెచ్చుకోగలిగినా సీట్లను, చైర్మన్ స్థానాలను అనుకున్న స్థాయిలో దక్కించుకోలేకపోయిందని ఆ పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు.

## మున్సి‘పోల్స్’తో అధికార పార్టీలో జోష్ మరో ‘స్థానిక’ యుద్ధానికి సై..!

మొదటి పేజీ తరువాయి

పది పరీక్షలు ముగియగానే..మార్చి మొదటి వారం లేదా రెండో వారంలో ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నెల చివరివరకు జరుగనున్నాయి. అదే సమయంలో అధికారులు, మంత్రులు బడ్జెట్ సెషన్స్‌లో బిజీలో ఉండనున్నారు. కావున ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదు. అలాగే, టెన్త్ ఎగ్జామ్స్ కూడా మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు కొనసాగనుండగా ఎలక్షన్స్ నిర్వహించడం కష్టం. దీంతో ఏప్రిల్ 10 తర్వాత షెడ్యూల్ విడుదల చేసి ఏప్రిల్ చివరివరకు ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తిచేసేలా షెడ్యూల్ తయారు చేస్తున్నట్లు సమాచారం. మే నెలలో విపరీతమైన ఎండల కారణంగా పోలింగ్ నిర్వహణ కష్టంగా మారనుంది. దీనికి తోడు వేసవిలో సహజంగా తలెత్తే తాగు నీరు, కరెంట్ కోతల సమస్యలు రూలింగ్ పార్టీపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది.

కోర్ అర్బన్‌లో పట్టు కోసం ప్లాన్: మున్సిపల్ ఎన్నికలతో పాటు రెండు నెలల క్రితం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పెద్ద ఎత్తున స్థానాలను సొంతం చేసుకున్నది. మొదటి నుంచి కోర్ అర్బన్ ఏరియాల్లో కాంగ్రెస్‌కు పట్టులేదు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఆ పార్టీ ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకోలేదు. దీంతో ముందుగా అవుటర్ రింగ్ రోడ్డులో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహిస్తే ఎలా ఉంటుందని ఆలోచన చేస్తున్నది. ఈ మధ్య జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో పార్టీ శ్రేణులు మంచి జోష్‌లో ఉండగా.. ఈ సమయంలోనే కోర్ అర్బన్ ఏరియాలోని మున్సిపల్ కార్పోరేషన్లకు ఎన్నికలు నిర్వహిస్తే పాజిటివ్ రిజల్ట్ వస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి తిరుగులేకుండా ఉంటుందని ప్రభుత్వ పెద్దలు అంచనా వేస్తున్నట్లు తెలిసింది. జీహెచ్ఎంసీ పునర్విభజనలో భాగంగా ఇటీవల 3 కార్పొరేషన్లు( గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి) ఏర్పాటు చేయగా.. ఈ మూడు కార్పొరేషన్లకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించి, తమ ఖాతాలో వేసుకోవాలని అధికార పార్టీ భావిస్తోంది.

90 శాతం ఎంపీటీసీ, జడ్పీటీసీ లు టార్గెట్: సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుకున్నది. దీంతో వెంటనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తే రాజకీయంగా ఎలాంటి ప్రయోజనాలుంటాయని అధికార పార్టీ నేతలు ఆరా తీస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నుంచి వచ్చే 10 శాతం నిధులు నిలిచిపోవడం తప్పా ఇతర సమస్యలు లేవంటున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికల తరువాత యాసంగి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించగా త్వరలో ఆ నిధులను రైతుల ఖాతాలో జమ చేసే అవకాశం ఉంది. ఈ సమయంలో ఎన్నికలకు వెళ్తే 90 శాతం పైగా ఎంపీటీసీ, జెడ్పీటీసీలు గెలిచి, మెజార్టీ మండల, జిల్లా పరిషత్ అధ్యక్ష పదవులను సొంతం చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. కాగా, కోర్ అర్బన్ ఏరియాలోని మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల తరువాత కూడా ఎంపీటీసీ, జెడ్పీటీసీ నిర్వహించవొచ్చని మరికొందరు వాదిస్తున్నారు.

త్వరలో క్లారిటీ: ముందు ఏ ఎన్నికలకు వెళ్లాలనే అంశంపై ఈ నెలాఖరుకు క్లారిటీ వచ్చే అవకాశం ఉందని మంత్రులు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యే ముందు కేబినెట్ సమావేశం జరుగనుండగా.. కోర్ అర్బన్ ఏరియాలోని మున్సిపల్ ఎన్నికలకు ముందువెళ్లడమా? ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు వెళ్లడమా? అనేది క్లారిటీ వస్తుందని అంటున్నారు.

## గ్లోబల్ వ్యాక్సిన్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా హైదరాబాద్: రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

బయోఏషియా తన పేరును దాటి బయో–వరల్డ్‌గా మారుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారు. సైన్స్, ఏఐ, బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందనే నమ్మకం తనకు ఉందన్నారు. ఇటీవల “తెలంగాణ రైజింగ్ 2047” విజన్‌ను ప్రకటించామని 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం మా లక్ష్యం అని చెప్పారు.

తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కండి:

ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు , ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరం అన్నారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారని ఈ సౌకర్యాలు తెలంగాణ అందిస్తోందని చెప్పారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందని చెప్పారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామన్నారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందని ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని మీ జీసీసీలను స్థాపించి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించాలని సీఎం పిలుపునిచ్చారు. మాలిక్యూల్స్, ఔషధాలను డిజైన్ చేయాలని, క్లినికల్ అనలిటిక్స్‌ను నడపాలన్నారు. ఏఐ ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేసి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం చెప్పారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవ విజ్ఞాన రాజధానిగా ఎదిగేలా చేద్దామన్నారు. ప్రపంచ అవసరాలకు తెలంగాణ సిద్ధంగా ఉందని, తెలంగాణ అంటే బిజినెస్ అని చెప్పారు. అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో మీరంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## మంత్రి వివేక్ కాన్వాయ్‌పై రాళ్లు, చెప్పుల దాడి



న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక రాళ్లదాడికి దారితీసింది. మున్సిపల్ ఆఫీస్ వద్దకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్?లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు. దీంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ శ్రేణులు అక్కడికి వచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్, పోలీసులపై రాళ్లదాడి చేశారు. ఈ ఘటనలో మంత్రి వివేక్ కారుతో పాటు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. పోలీస్ కానిస్టేబుల్, మరో ఇద్దరికి గాయాలయినట్లు తెలుస్తోంది.

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు వైసీపీ పట్టు.. మండలి వాయిదా

న్యూస్ డెస్క్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఏపీ శాసనమండలి సమావేశాలు రెండ్రోజుల విరామం తర్వాత మంగళవారం ఉదయం 11 గంటల పునఃప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే.. వైసీపీ నేతలు తిరుమల కల్తీ నెయ్యి అంశంపై చర్చించాలని పట్టుబట్టారు. దీంతో సభలో గందగోళం నెలకొంది. కల్తీ నెయ్యిపై చర్చించాల్సిందేనంటూ నినాదాలు చేస్తూ వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. హెరిటేజ్, ఇందాపూర్ డెయిరీల నెయ్యి సరఫరాపై వైసీపీ వాయిదా తీర్మానం ఇవ్వగా.. ఛైర్మన్ దానిని తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులంతా ప్లకార్డులతో ఆయన పోడియంను చుట్టుముట్టారు. ఆందోళన నేపథ్యంలో ఛైర్మన్ శాసనమండలిని వాయిదా వేశారు.

# రెండు కోట్ల బీమా కోసం కుట్ర

మొదటి పేజీ తరువాయి

అదే గ్రామానికి చెందిన కట్టా సాయిదీపక్, యశ్వంత్ తో గత ఆరు నెలలుగా స్నేహం చేస్తూ అతనికి అన్ని విధాలా అండగా ఉంటున్నట్లు నటించాడు. వీరిద్దరితో పాటు భద్రాచలానికి చెందిన ప్రైవేట్ బ్యాంక్ ఇన్సూరెన్స్ సేల్స్ ఆఫీసర్ కొండ భానుప్రకాశ్ కూడా కలిశాడు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సాయిదీపక్, ఇన్సూరెన్స్ రంగంలో అవగాహన ఉన్న భానుప్రకాశ్ కలిసి యశ్వంత్ ను చంపితే వచ్చే బీమా సొమ్ముతో సెటిల్ అవ్వాలని భయంకరమైన ప్లాన్ వేశారు.

ఒకే ఇంటి పేరును వాడుకుని..కులాలు వేరైనా యశ్వంత్,సాయిదీపక్ ల ఇంటి పేరు ఒకటి (కట్టా) కావడంతో నిందితులకు అది కలిసివచ్చింది.నాలుగు నెలల క్రితం యశ్వంత్ పేరిట రెండు కోట్ల రూపాయల బీమా చేయించిన నిందితులు, యశ్వంత్ కు సాయిదీపక్ సోదరుడు అవుతాడని రికార్డుల్లో చూపిస్తూ నామినీగా పేరు నమోదు చేయించారు.

హత్యాయత్నం – ప్రమాదంగా చిత్రీకరణ: పథకంలో భాగంగా గత శనివారం రాత్రి భద్రాచలంలో యశ్వంత్ కు ఒక స్కూటీ ఇప్పించి, మద్యం కొనిచ్చి సారపాక సమీపంలోని మోతె పట్టీనగర్ కు రమ్మన్నారు. సాయిదీపక్, భానుప్రకాశ్ కారులో ముందుగానే అక్కడికి చేరుకున్నారు. యశ్వంత్ వచ్చాక సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద మద్యం తాగిస్తూ ఉండగా, నిందితులు ఒక్కసారిగా అతడి తలపై బలమైన వస్తువుతో దాడి చేశారు.యశ్వంత్ స్పృహ కోల్పోయాక, అతడిని రోడ్డుపై పడుకోబెట్టి,స్కూటీని దూరంగా పడేశారు. అంతా రోడ్డు ప్రమాదంగా కనిపించేలా సెటప్ చేశారు.అయితే అటుగా వెళ్తున్న స్థానికులు రక్తం మడుగులో ఉన్న యశ్వంత్ ను గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈలోగా నిందితులు అక్కడకు వచ్చి గాయపడింది మాకు తెలిసిన వాడే అని నమ్మించి అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు.యశ్వంత్ ను భద్రాచలం నుంచి గుంటూరు,అక్కడి నుంచి తిరిగి ఖమ్మం తరలించగా,ప్రస్తుతం ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.పోలీసులు అనుమానంతో విచారించగా అసలు విషయం బయటపడింది. ఇన్సూరెన్స్ ఏజెంట్లు లేదా తెలిసిన వారు ఉచితంగా బీమా చేయిస్తామన్నా, నామినీ వివరాలు తారుమారు చేస్తున్నా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఈ ఘటన ద్వారా హెచ్చరిస్తున్నారు. బూర్గంపాడు ఎస్ఐ మేడా ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఓబుళాపురం మైనింగ్ కేసు.. ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ నిబంధనల ప్రకారం గనులను సొంత పరిశ్రమ అవసరాలకు మాత్రమే కేటాయించాలని.. కానీ, శ్రీలక్ష్మి తన అధికార పరిధిని మించి ప్రభుత్వ ఉత్తర్వుల నుండి ‘క్యాప్టివ్’ అనే పదాన్ని తొలగించారని ఆరోపించారు. దీంతో నిందితులు ఖనిజాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకుని భారీగా లాభపడటానికి దారులు తీశారని సీబీఐ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. శ్రీలక్ష్మి పదవిలో ఉన్న కాలంలోనే ఆమె మరిది పేరుతో భారీగా అక్రమాస్తులు కూడబెట్టారని, ఇవన్నీ మైనింగ్ కేటాయింపులకు ప్రతిఫలంగా వచ్చినవేనని సీబీఐ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో శ్రీలక్ష్మిపై సీబీఐ కోర్టులో విచారణ ముమ్మరం కానుంది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు గాలి జనార్ధన్ రెడ్డి సహా పలువురికి జైలు శిక్షలు ఖరారైన నేపథ్యంలో ప్రస్తుతం సీనియర్ ఐఏఎస్ శ్రీలక్ష్మి కూడా ఉచ్చు బిగుస్తోంది.

# తొర్రూరు మున్సిపల్ ఎన్నికల ఉద్రిక్తతలపై మాజీ మంత్రి భావోద్వేగం

### -కన్నీళ్లు పెట్టుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు




తెలుగు గళం న్యూస్ వరంగల్/తొర్రూరు: తొర్రూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చోటుచేసుకున్న ఉద్రిక్త పరిణామాలపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు.తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి అన్యాయం, అరాచకం ఎప్పుడూ చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేనేం సమాధానం చెప్పాలి? రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తనను ఆర్డీవో కార్యాలయానికి, మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లనివ్వలేదని ఆరోపించారు. "నన్ను ఎందుకు అరెస్ట్ చేశారు? మా వారందరినీ కూడా అరెస్ట్ చేశారు. కానీ ఝాన్సీ రెడ్డి మాత్రం అన్ని చోట్లకు వెళ్లింది" అని ప్రశ్నించారు.మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత మరియు మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని దయాకర్ రావుకు మద్దతు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫిషియో ఓటు అంశంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు."నా రాజకీయ జీవితంలో ఇంత మోసం, ఇంత దగా నేను ఎప్పుడూ చూడలేదు.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా ఇలాంటి పరిస్థితి రాలేదు" అంటూ తీవ్రంగా విమర్శించారు.ఈ ఘటనతో తొర్రూరు రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఎన్నికల నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసులు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శివునిపల్లి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 17: జనగామలోని ప్రెస్టోన్ స్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 14న నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ పురుషుల, మహిళల బేస్ బాల్ ఎంపికల్లో శివునిపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.తెలంగాణ సీఎం కప్ 2వ ఎడిషన్ పురుషుల రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు పదవ తరగతి విద్యార్థులు గుగులోతు మధుసూదన్, నర్సింగ సాత్విక్, బానోత్ ప్రకాష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్ తెలిపారు.ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 18 నుండి 20 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగనున్నాయని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండ రవి పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రాధిక, పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు జొన్నల రాజేశ్వర్, యంజాల ప్రభాకర్, ఎండీ దస్తగిరి, నాగబండి వెంకట్ రామ్ నరసయ్య, క్రీడా పోషకులు గోలి రాజశేఖర్, పాలకుర్తి సోమశేఖర్ అభినందించారు.రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు కూడా విద్యార్థులను అభినందించారు.

# తొర్రూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికలపై చాడ మరియా సురేఖ విమర్శలు



తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట: తొర్రూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో జరిగిన పరిణామాలపై వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి, తెలుగుదేశం పార్టీ నాయకురాలు చాడ మరియా (సురేఖ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో మంత్రి పదవిలో ఉన్న సమయంలో కూడా ఇలాంటి నీచ రాజకీయాలను తాను చూడలేదని, ముఖ్యంగా ఎర్రబెల్లి దయాకర్ రావు కాలంలో రాజకీయాల్లో కొంత విలువలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన తెరాస కౌన్సిలర్లను డబ్బులు, అధికార బలం ద్వారా బెదిరించి తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు.ఒక ఎంపీ రెండు చోట్ల ఓటు వేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చ తెస్తాయని అన్నారు.అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులపై దాడులు, అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమైన రాజకీయమని విమర్శించారు. 15 సంవత్సరాల తర్వాత ప్రజలు అవకాశం ఇచ్చినా, రౌడీ రాజకీయాలు చేయడం బాధాకరమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, ఇలాంటి రాజకీయాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అసహ్యం కలిగిస్తున్నాయని, విలువలు లేని రాజకీయాల్లో కొనసాగాలా వద్దా అన్న ఆలోచనలో ఉన్నట్లు దయాకర్ రావు మీడియా ముందు భావోద్వేగానికి లోనయ్యారని గుర్తుచేశారు. అధికార యంత్రాంగాన్ని రాజ్యాంగ విరుద్ధంగా ఉపయోగిస్తూ కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని చాడ మరియా సురేఖ మండిపడ్డారు.

# ఆ ఒక్క ఓటు... తొర్రూరులో కాంగ్రెస్‌కు జీవం

### ఎర్రబెల్లిని కన్నీటి పర్యంతం చేసిన ఘట్టం





తెలుగు గళం న్యూస్ వరంగల్/తొర్రూరు: తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో పడిన ఆ ఒక్క నిర్ణాయక ఓటు రాజకీయ సమీకరణాల్ని పూర్తిగా మార్చేసింది. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య వేసిన ఆ కీలక ఓటు అధికార పీఠానికి దారి చూపగా, అదే ఓటు ప్రత్యర్థి వర్గానికి తీవ్ర నిరాశను మిగిల్చింది.ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల ప్రక్రియలో చివరి క్షణంలో వచ్చిన ఈ మలుపు స్థానిక రాజకీయాల్లో టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.ఆ ఓటుతో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ విజయం దిశగా అడుగులు వేసి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. సంఖ్యలు సమానంగా నిలిచిన సమయంలో ప్రతి ఓటు విలువ పెరిగిన వేళ, ఎంపీ కావ్య తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం, పార్టీ శ్రేణులను ఐక్యం చేసి నిలబెట్టిన నాయకత్వం గెలుపుకు బాట వేసిందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.అయితే ఇదే ఫలితం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు తీవ్ర భావోద్వేగాన్ని మిగిల్చింది.ఫలితం వెలువడిన క్షణంలో కేవలం ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీటి పర్యంతం అయ్యారు అని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. చివరి వరకు విజయం తమదేనన్న నమ్మకంతో ఉన్న వర్గాలు ఒక్కసారిగా నిశ్శబ్దానికి లోనయ్యాయని సమాచారం.విజయం అనంతరం ఎంపీ కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలతో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించి, ఇది కార్యకర్తల ఐక్యతకు వచ్చిన ఫలితమని పేర్కొన్నారు.అనంతరం తొర్రూరు మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రావణ్‌కుమార్, వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన సోమరజిని రాజశేఖర్‌లను ఎంపీ కావ్య అభినందించి పట్టణ అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలని సూచించారు.తొర్రూరు రాజకీయ చరిత్రలో ఈ ఎన్నిక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది.ఒక్క ఓటు ఎంత శక్తివంతమో, సరైన సమయంలో తీసుకున్న నిర్ణయం ఎలా చరిత్రను మార్చగలదో ఈ ఫలితం మరోసారి నిరూపించింది.ఒకవైపు కాంగ్రెస్‌కు జీవం పోసిన ఆ ఓటు మరోవైపు ప్రత్యర్థి వర్గాన్ని భావోద్వేగానికి గురి చేసిన అరుదైన రాజకీయ ఘట్టంగా ఇది గుర్తుండిపోనుంది.

# ఏడ్చిన ఎర్రబెల్లి దయాకర్ రావు-తొర్రూరు రాజకీయాల్లో సంచలనం



తెలుగు గళం న్యూస్ వరంగల్: తొర్రూరు మున్సిపల్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాల మధ్య మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బహిరంగంగానే కన్నీరు పెట్టుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.ప్రస్తుత రాజకీయాలను చూస్తుంటే రాజకీయాల్లో కొనసాగాలా వద్దా అనే ఆలోచన వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తొర్రూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో లాటరీ విధానంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం ఆయనకు తీవ్ర నిరాశ కలిగించింది. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తాను ఏ సమాధానం చెప్పాలో అర్థం కావడం లేదని భావోద్వేగానికి లోనయ్యారు. మున్సిపల్ కార్యాలయానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం, పోలీస్ స్టేషన్‌లో ఉంచడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసింది.తొర్రూరు మున్సిపాలిటీలో మొత్తం 16 కౌన్సిలర్ స్థానాలు ఉండగా, భారత రాష్ట్ర సమితి పార్టీ 9 స్థానాలు, కాంగ్రెస్ 7 స్థానాలు గెలుచుకుంది.సాధారణంగా చైర్మన్ పదవి బీఆర్ఎస్‌కే దక్కాల్సి ఉన్నప్పటికీ, చివరి నిమిషంలో ఒక కౌన్సిలర్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడంతో సమీకరణాలు మారిపోయాయి. ఓట్లు చెరో ఎనిమిదికి చేరడంతో తుది నిర్ణయం లాటరీపై పడింది. లాటరీలో కాంగ్రెస్ కౌన్సిలర్ తూనం శ్రవణ్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.ఎక్స్ ఆఫీషియో ఓటు అంశంపై వివాదం నెలకొనడంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది.దీర్ఘకాలంగా తన ఆధిపత్యంలో ఉన్న ప్రాంతంలో ఈ పరిణామం ఎర్రబెల్లికి కోలుకోలేని దెబ్బగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో యువ నాయకురాలు యశస్విని రెడ్డి చేతిలో ఓటమి పాలైన ఆయనకు, ఇప్పుడు మున్సిపల్ ఫలితం మరింత భావోద్వేగానికి గురిచేసింది.మీడియా ముందు స్పందించిన ఎర్రబెల్లి, విలువలు లేని రాజకీయాలు అసహ్యం కలిగిస్తున్నాయని, రాజ్యాంగ విరుద్ధంగా అధికార యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడిన తన కేడర్‌ను ఎలా నమ్మబలుకాలో అర్థం కావడం లేదని చెప్పుతూ ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.

# దైవప్రవక్త ముహమ్మద్ (స) పట్ల అపార భక్తిని చాటిన వాగ్దాత్త మసీహ జీవితం ఆదర్శం






తెలుగు గళం న్యూస్ లండన్: అహ్మదీయ ముస్లిం జమాత్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక అధినేత, ఐదవ ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ లండన్‌లోని టిల్‌ఫోర్డ్ ప్రాంతంలో ఉన్న ముబారక్ మసీదులో శుక్రవారం ఉపన్యాసాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన వాగ్దాత్త మసీహ్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అలైహిస్సలాం) దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పట్ల ప్రదర్శించిన అచంచల ప్రేమ, విధేయత, ఆధ్యాత్మిక ఉన్నతిని విశదీకరించారు.వాగ్దాత్త మసీహ్ చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన భక్తి జీవితం గడిపారని ఖలీఫా పేర్కొన్నారు.రాత్రివేళ తహజ్జుద్ ప్రార్థనలు, పవిత్ర ఖురాన్ పఠనం, సామూహిక నమాజ్‌లలో నియమితంగా పాల్గొనడం ఆయన జీవితంలో భాగమైందని తెలిపారు.ఆయన పాటించిన రహస్య ఉపవాసాలు, నిస్వార్థ సేవా భావాన్ని కూడా ఖలీఫా ప్రస్తావించారు. తన భక్తిని ఎప్పుడూ ప్రదర్శనగా మార్చకుండా, ఉపవాసాల సమయంలో తనకు వచ్చిన ఆహారాన్ని అవసరమైన వారికి అందించేవారని చెప్పారు.ఈ విధంగా దేవుని కోసం నిశ్శబ్దంగా త్యాగ జీవితం గడిపారని వివరించారు. ఉపవాస దీక్షల సమయంలో వాగ్దాన మసీహ్ అనుభవించిన ఆధ్యాత్మిక దర్శనాలను వివరిస్తూ, దేవుని ప్రేమకు ప్రతీకలైన జ్యోతి స్తంభాలను ఆయన చూశారని ఖలీఫా తెలిపారు. ఈ అనుభవాలు భౌతిక ప్రపంచ ఆనందాలకు అతీతమైన ఆధ్యాత్మిక పరమానందాన్ని అందించాయని చెప్పారు.ఉపన్యాసాన్ని ముగిస్తూ, వాగ్దాత్త మసీహ్ జీవితం నేటి ముస్లింలకు ఆదర్శమని, దైవప్రవక్త బోధనలను ఆచరణలో చూపించిన జీవ సాక్ష్యమని ఖలీఫా పేర్కొన్నారు.ఆయన చూపిన మార్గంలో నడిచే శక్తిని అందరికీ ప్రసాదించాలంటూ ప్రార్థనతో ఉపన్యాసాన్ని ముగించారు.


# తమ్మడపల్లి జి గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





తెలుగు గళం న్యూస్ జఫర్గడ్ ఫిబ్రవరి 17: జనగామ జిల్లా జఫర్గడ్ మండలం తమ్మడపల్లి జి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించిందని కొనియాడారు. ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మన్ననలు పొందాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మారపల్లి కుమార్‌తో పాటు ముహమ్మద్ బషీర్, యాదగిరి , రాములు,సారయ్య, నాగరాజు,అంకూస్, కరుణాకర్, రియాజ్, నాగేష్ మరియు ఇతర పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్ లో ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 17: స్టేషన్ ఘనపూర్‌లోని భారత రాష్ట్ర సమితి కార్యాలయం వద్ద కే. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రాజయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కేక్ కట్ చేసి కేసిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కేసిఆర్ పాత్ర చారిత్రాత్మకమని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. సంక్షేమ పథకాలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నర్సింహారెడ్డి, సోమిరెడ్డి, బంగ్లా శ్రీను, మధు, చల్ల రమ్య, అనిల్, బూర్ల రాజేశ్వర్, పొన్న రాజేష్, తాటికొండ సురేష్, రాజు, మల్లేష్, సుజాత, రమాదేవి తదితరులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బొమ్మెర సంధ్యకు నివాళులు

### కుటుంబాన్ని పరామర్శించిన మంచాల ఎల్లయ్య



తెలుగు గళం న్యూస్ జఫర్ఘడ్ ఫిబ్రవరి 17: జఫర్‌గడ్ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బొమ్మెర సాంబరాజు భార్య బొమ్మెర సంధ్య పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ దుర్ఘటన పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఇల్లందుల బాబు, కాంగ్రెస్ పార్టీ జఫర్‌గడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రేగొండ మండలంలో మిర్చి పంట దొంగతనం

### మూడు లక్షల పంట మాయం,రైతు కన్నీరు,పోలీసుల దర్యాప్తు ప్రారంభం





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో రైతు పంట దొంగతనం ఘటన వెలుగుచూసింది.మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన రైతు చల్లా కుమారస్వామి పండించిన మిర్చి పంటను గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి దొంగతనం చేశారు.రైతు తెలిపిన వివరాల ప్రకారం,జగ్గయ్యపల్లి-రేగొండ రోడ్డులో తన వ్యవసాయ చేను వద్ద కోత కోసి కుప్పగా నిల్వ ఉంచిన మిర్చి పంటను గత రాత్రి సమయంలో దుండగులు ఎత్తుకెళ్లారు.ఆరు కాలం శ్రమించి పండించిన పంటను ఒక్క రాత్రిలోనే కోల్పోయానని రైతు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.మిర్చి పంట సాగు కోసం సుమారు రూ.4 లక్షలు అప్పు తీసుకుని సాగు చేశానని,దొంగలు సుమారు రూ.3 లక్షల విలువైన మిర్చిని తీసుకెళ్లారని కన్నీటి పర్యంతమై తెలిపారు.కష్టానికి ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై రైతు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు స్థానిక ఎస్సై రాజేష్ మీడియాకు తెలిపారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని,బాధ్యుల్ని గుర్తించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఘనంగా జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకలు

### నేడు ఈజీఎస్ కూలీలతో తెలంగాణ బాపు కెసిఆర్ జన్మదిన వేడుక కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన ఉపసర్పంచ్ శనక్కాయల సత్యం



తల్లాడ ఫిబ్రవరి 17, గళం న్యూస్: తల్లాడ మండలం నరసింహారావు పేట గ్రామంలో తెలంగాణ బాపు,స్వరాష్ట్ర స్వాప్నికుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మనందరి అభిమాన నాయకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలు గోపాలపేట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ శనక్కాల సత్యనారాయణ నేతృత్వంలో ఈజీఎస్ కూలీల మధ్య మంగళవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఇంత సుభిక్షంగా ఉందంటే కేవలం కేసీఆర్ పుణ్యమేనని ఆయన గుర్తు చేశారు. దాదాపు 60 సంవత్సరాల నుండి ఎందరో తెలంగాణ సాధన కోసం పనిచేశారని.కానీ ఎవ్వరికీ సాధ్యపడలేదని, కెసిఆర్ తన ఆకంటిత దీక్షతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసి తెలంగాణను సాధించారని ఆయన తెలియజేశారు.ఈ రాష్ట్రం ఇంత అభివృద్ధిలో ఉందంటే కెసిఆర్ సలవేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ క్షేత్ర సహాయకులు అగస్టిన్, టెక్నికల్ అసిస్టెంట్, మేట్ లు,రైతులు, ఈజీఎస్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకిష్టాపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



తెలుగు గళం న్యూస్, గార్ల/ ఫిబ్రవరి 17, మహబూబాబాద్ జిల్లా: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, అపర భగీరథుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా చిన్నకిష్టాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంగావత్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఉదయ్ కిరణ్, వీరన్న, భాస్కర్ ,చిరంజీవి శ్యామ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి యూత్ నాయకత్వంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ యూత్ రేగొండ టౌన్ అధ్యక్షుడు మాడగాని నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని, మళ్లీ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందడుగు వేసిందని, సంక్షేమ పథకాల ద్వారా పేద, రైతు, కార్మిక వర్గాలకు బలమైన అండ లభించిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పోడేటి శివ, మహమ్మద్ గౌస్పాషా, ఎడ్ల అనూష్ రెడ్డి, బండి వెంకటేష్, గండి నరేష్, పూజారి నాగరాజు, పసుల రాజు, కోలేపాక అర్జున్, మడగాని శివ, గంజి రజనీకాంత్, పేరాల ప్రశాంత్, మడగాని అజయ్, మడగాని నిషాంత్, ఓరంగంటి నిషాంత్, ఎడ్ల గణేష్, బైరాగిని కృష్ణ, తడక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పలిమేల మండల కేంద్రంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి పలిమెల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 73వ జన్మదిన వేడుకలను భారత రాష్ట్ర సమితి మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి, మిఠాయిలు మరియు పండ్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకల సందర్భంగా మండల అధ్యక్షుడు ఆలం సత్యనారాయణ, మండల యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్ మాట్లాడుతూ, కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు.ఆయన హయాంలో పలిమేల మండలానికి కొత్తగా పరిపాలనా విభజనలు,మోదేడు నూతన గ్రామపంచాయతీ ఏర్పాట్లు, రహదారులు, వంతెనలు వంటి మౌలిక సదుపాయాలు విస్తృతంగా అభివృద్ధి చెందినట్లు వివరించారు. రైతు సంక్షేమం కోసం రైతు బంధు వంటి పథకాలను ప్రవేశపెట్టడం ద్వారా వ్యవసాయ రంగానికి బలమైన అండ లభించిందని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతులు రైతు బంధు కోసం ఎదురుచూస్తున్నారని నాయకులు విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, వికలాంగులు, వితంతువులు తదితరులకు పెన్షన్ పెంపు వంటి హామీలు ఇంకా అమలులోకి రాలేదని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ అభిప్రాయాన్ని వెల్లడించాలని వారు పిలుపునిచ్చారు.మంథని నియోజకవర్గంలోని మండలాలతో పోలిస్తే పలిమేల మండల ప్రజలు అభివృద్ధి దిశగా పనిచేసిన నాయకత్వాన్ని విశ్వసించి బిఆర్ఎస్





పార్టీకి విశేష ఆదరణ ఇచ్చారని నాయకులు గుర్తుచేశారు.కార్యక్రమంలో మండల నాయకులు కుమ్మరి సారయ్య, గోమాస ఆదినారాయణ,సప్పిడి మాంతయ్య,కలుగూరి సమ్మయ్య,మోతె కిష్టయ్య,పడాల రమేష్, కమ్మల రంజిత్, మడే సత్యనారాయణ, కాల్వపల్లి వెంకటి, జనగామ రామ్మూర్తి, కుమ్మరి పోచమల్లు, యూత్ నాయకులు మోతె ప్రశాంత్, పాగె సంతోష్, బొచ్చు తిరుపతి, దుంప నరేష్, టింగ రాకేష్, గడ్డేమ్ ఉదయ్ కిరణ్, వాసం నవీన్, బాను చందర్, బాపు, రవి, కాల్వపల్లి శ్రీను, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల అంతర్ రాష్ట్ర స్థాయి పోటీలు మరియు మహిళా సంస్కృతిక పోటీలు




తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం/ ఫిబ్రవరి 17, ఖమ్మం జిల్లా : స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ నెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న విద్యుత్ ఉద్యోగుల అంతర్ రాష్ట్ర స్థాయి పోటీలు మరియు సంస్కృతిక పోటీలు మహిళా క్యారమ్స్, చదరంగ, టేబుల్ టేనిష్, బ్యామెంటేన్, టెన్నికాహేడు పోటీలు పురుషులకు టెన్నిస్ పోటీలను శ్రీ వి రాంబాబు సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ళిఓఎంసీ అండ్ ట్రాన్స్పోర్ట్ రి ఘనంగా ఈ స్పోర్ట్స్ ని నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 18 జిల్లాల నుండి పురుషులు మహిళా ఉద్యోగులు సుమారు 300 మందిని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి. బాబు నాయక్, జనరల్ సెక్రెటరీ ఎన్ .జగన్నాథం స్పోర్ట్స్ ఆఫీసర్, ఎం.వీ కృష్ణారావు అవుట్ డోర్ సెక్రెటరీ పివి అప్పారావు, ఇండోర్ సెక్రెటరీ అశోక్ కోశాధికారి, సాంస్కృతిక సెక్రెటరీ డి సాంబశివరావు, మహిళా ప్రతినిధి జి కవిత, టోర్నమెంట్ ఇన్చార్జ్ జి మధు, సురేష్, సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి క్రీడాకారునికి వివిధ జిల్లాల నుంచి వచ్చిన వారికి అందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు




## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల జన్మదిన వేడుకలు



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి17(తెలుగుగళం)న్యూస్:సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలోని మర్లపాడు గ్రామంలో మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శిల్పి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు, యువజన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు ప్రస్తుత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపారమని, ఆయన నాయకత్వం వల్లే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోయిందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, పల్లె ప్రగతి, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు మేలు జరిగిందని కొనియాడారు.మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పార్టీకి తమ పూర్తి మద్దతు కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుత ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కేసీఆర్ ఆశయ సాధన కోసం గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు"




సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి17(తెలుగుగళం)న్యూస్:సత్తుపల్లి పట్టణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన నుండి రాష్ట్ర అభివృద్ధి వరకు కేసీఆర్ గారి నాయకత్వం ఎల్లప్పుడూ అందరికీ స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

## రాయితీపై వ్యవసాయ రోటావేటర్లు మరియు ట్రాక్టర్ పనిముట్లు

సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి17(తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గానూ,వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా, రాయితీపై 6 రోటావేటర్లు మరియు 11 ట్రాక్టర్ పనిముట్లకు ప్రభుత్వం బడ్జెట్ ప్రకటించింది.కావలసిన రైతులు ది.18.02.2026 అనగా నేటి సాయంత్రం 5 గంటలలోపు,వేంసూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు ఫారంతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్(ఆర్ సి- అగ్రికల్చర్ పర్పస్), ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం(నకళ్ళు), పాసుపోర్ట్ ఫోటోలు సమర్పించాలని మండల వ్యవసాయాధికారి పచ్చల రాంమోహన్ మంగళవారం తెలిపారు.

## సత్తుపల్లి డిపో నీలాద్రి ఆదాయం రూ 844428 డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ



సత్తుపల్లి, ఆర్ సి, ఫిబ్రవరి 17 (తెలుగుగళం)న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి నీలాద్రి 26 బస్సులు నడపగా 844428 రూపాయలు ఆదాయం వచ్చినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా 15వ తేదీ ఉదయం నాలుగు గంటల నుండి 16వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం నడిపినట్లు ఆయన వివరించారు. తద్వారా ఈపికె 92.66, ఓ ఆర్142 వచ్చినట్లు ఆయన తెలిపారు. 9113 కిలోమీటర్లు ఆపరేట్ చేసినట్లు ఆయన వివరించారు. గత సంవత్సరం తో పోలిస్తే 26000 అదనంగా ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. మొత్తం ప్రయాణికులు 23,422 మంది ప్రయాణించగా వారిలో 14127 మంది మహాలక్ష్మి స్కీం ద్వారా ప్రయాణించిన మహిళలు ఉన్నట్లు ఆయన తెలిపారు.గత సంవత్సరంతో పోలిస్తే 500 మంది ప్రయాణికులు అదనంగా తమ బస్సులలో ప్రయాణించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఆర్టీసీ బస్సులను ఆదరించిన ప్రయాణికులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో: అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి పాల్గొన్నారు.

## చిన్న పాపను తప్పించబోయి బైక్ స్కిడ్" ప్రథమ చికిత్స చేసిన 108 సిబ్బంది"



సత్తుపల్లి,ఆర్ సి, ఫిబ్రవరి 17 (తెలుగుగళం) న్యూస్: ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో మంగళవారం అన్నపురెడ్డిపల్లి రోడ్ లో బైక్ యాక్సిడెంట్ జరిగింది. ద్విచక్ర వాహనదారుడు అక్క మరియు భార్య తో పాటు కిష్టారం నుంచి చెరుకుపల్లి గ్రామం వెళుతుండగా అకస్మాత్తుగా రోడ్డు మీదకు వచ్చిన చిన్న పాపను తప్పించబోయి కింద పడిపోయారు. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది (ఈఏంటి) ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ, పైలట్ ఏకాంత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. యాక్సిడెంట్ లో ద్విచక్ర వాహనదారుడు అక్క కూరం. భద్రమ్మ 50 సంవత్సరాలు. తీవ్ర గాయాలు పాలైంది, ఎడమ కాలు మడమే, పాదం పూర్తిగా విరిగిపోయింది. పరీక్షించిన సత్తుపల్లి 108 సిబ్బంది, గాయాలకు కట్లు కట్టి, ఇంజక్షన్స్ అందిస్తూ, సెలెన్ బాటిల్స్ పెడుతూ, ఆక్సిజన్ పెడుతూ, సి కాలర్( మెడ పట్టి ), పెడుతూ ధైర్యం చెబుతూ, అంబులెన్స్ లోనే మెరుగైన వైద్యం అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని, కిష్టారం, చెరుకుపల్లి వాహనదారులు, ఖమ్మంజిల్లా 108 మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్.నజీరుద్దీన్ అభినందించారు.

## తల్లాడ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



తల్లాడ గళం న్యూస్.17.2.2026: తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, అపర భగీరథులు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, రైతుబంధు ప్రదాత, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ , ప్రదాత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, మన ప్రియతమా శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా తల్లాడ మండల పార్టీ ఆధ్వర్యంలో తల్లాడ రింగ్ సెంటర్లో ముఖ్య నాయకులు సర్పంచులు, ఉప సర్పంచ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు. ఈ సందర్భంగా జై కేసీఆర్ జై జై కేసీఆర్ జై తెలంగాణ జై సండ్ర వెంకట వీరయ్య అనే నినాదాలు చేశారు. పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శ్రీనివాసరావు, పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్ మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరాల కాలంలో దేశంలో తెలంగాణను అభివృద్ధిలో ముందువరుసలో ఉంచారని, అదేవిధంగా వ్యవసాయంలో దేశంలోని అగ్రగామిగా నిలిపారని, ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అందించారని, ఆడబిడ్డలకు కేసీఆర్ కిట్ అందించారని, మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే నని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి , తలాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు , ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డిరెడ్డి తలాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, జోనల్ చైర్మన్లు బద్దం కోట రెడ్డి, కేతినేని చలపతి రావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, రుద్రాక్ష బ్రహ్మం, బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ, ఉప సర్పంచ్ ఇంజ కృష్ణార్జునరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, దగ్గుల రాశేఖర్ రెడ్డి, కంపాటి జమలయ్య, గుండ్ల వెంకటేశ్వరరావు, గుండ్ల నాగయ్య, ఇసనపల్లి వీరయ్య, తేళ్లూరి రఘు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎస్ ఎస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు సంఘసాని శ్రీను, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వింగ్ పమ్మీ కృష్ణారావు, ఇస్నపల్లి లక్ష్మణ్, ఇజ్జగాని గోవిందరావు, మారెళ్ళ దేవేందర్, మరి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయ దుందుభి



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గత నవంబర్/డిసెంబర్ నెలలో నిర్వహించిన డిగ్రీ I,III మరియు వీ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 86% ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అవ్వడం జరిగింది I సెమిస్టర్ 8.72సి జిపిఏ ,III సెమిస్టర్ లో 8.83,V సెమిస్టర్ 8.58సి జిపిఏ సాధించి ప్రతిభను చాటారు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ టి.జీవన్ కుమార్ పరీక్షల విభాగం ఇన్చార్జి మాదాల సుబ్రహ్మణ్యం,IQAC అధికారి నరసింహారావు, అధ్యాపక బృందం అభినందించారు ఈ విద్యా సంవత్సరము కూడా కళాశాలలో అత్యధిక విద్యార్థులు చేరి కళాశాల కల్పిస్తున్న సౌకర్యాలను పొందాలని టి.జీవన్ కుమార్ కోరారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు ఆ ఎమ్మెల్యేలను రీకాల్ చేయాలి..!



ఏపీ న్యూస్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసెంబ్లీ లాబీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిట్‌చాట్ చేశారు. అయితే, విధులు సక్రమంగా నిర్వర్తించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలంటూ పిలుపునిచ్చారు.. అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి అని స్పష్టం చేశారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కొందరు సభ్యులు సభకు హాజరుకాకుండానే జీతాభత్యాలు తీసుకుంటున్నారని.. సభకు హాజరుకాని సభ్యులకు జీతం కట్ చేయాలి కదా? అని ప్రశ్నించారు.. ఈ అంశాలన్నీ జాతీయ స్థాయిలో చర్చ చేపట్టామని... ఈ నిబంధన దాదాపు 8 దేశాల్లో అమల్లో ఉందన్నారు. ఇక, అసెంబ్లీలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ అటెండెన్స్ బాగా పని చేస్తోందన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కాగా, తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. మొక్కుబడిగా.. అసెంబ్లీ ప్రారంభమైన తొలిరోజు హాజరై.. ఆ తర్వాత సమావేశాలకు దూరంగా ఉంటున్నారు.. మండలికి హాజరైన శాసన సభకు మాత్రం హాజరుకాకపోడంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పలు సందర్భాల్లో ఎమ్మెల్యేల హాజరు విషయంపై చంలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే..

## ప్రశ్నోత్తరాలతో హాట్ హాట్ చర్చలు.. మూడు బిల్లులు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం!




ఏపీ న్యూస్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈరోజు ప్రారంభం కానున్నాయి. సభ కార్యక్రమాలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభమవుతాయి. సభ్యులు ప్రజా సమస్యలకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించేందుకు సిద్ధమవడంతో సభలో చర్చలు ఉత్కంఠభరితంగా సాగనున్నాయి. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు వ్యవస్థల క్రమబద్ధీకరణపై సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించనున్నారు. అలాగే ఏపీ-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణా సమస్యపై కూడా చర్చ జరగనుంది.

నాడు--నేడు పథకం (2019-24) అమలు పరిస్థితులు, నెల్లిమర్ల నియోజకవర్గంలో హైటెన్షన్ లైన్ల సమస్యలు, ఆక్వా రైతులకు ఒకే రకమైన విద్యుత్ సబ్సిడీ వంటి అంశాలు నేడు సభ దృష్టికి రానున్నాయి. వెనకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలు, రాళ్లపాడు జలాశయం పనుల పురోగతి, ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ గేట్ల పునర్నిర్మాణంపై కూడా సభ్యులు వివరణ కోరనున్నారు. హజ్ యాత్రికుల సౌకర్యాలు, మహిళలపై అఘాయిత్యాల నివారణ చర్యలపై ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

ఇక సభలో ప్రభుత్వం మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టనుంది. అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ ప్రారంభం కానుండటంతో ఆర్థిక విధానాలు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి ప్రాధాన్యతలపై అధికార-ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగే అవకాశముంది. అసెంబ్లీ సమావేశాలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి.

## కోటప్పకొండ ప్రభల జాతరలో అపశృతి



ఏపీ న్యూస్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): శివరాత్రి అంటేనే కోటప్పకొండ.. కోటప్పకొండ అంటే శివరాత్రి అనేలా జరుగుతుంది అక్కడ ప్రభల ఉత్సవం. కొండపై త్రికోటేశ్వరుడు.. కింద ప్రభలు.. రాత్రివేళల్లో ఆ ప్రభలు విద్యుత్ కాంతులీనుతూ ఉండగా జరిగే తిరనాళ్లు.. చూడ్డానికి రెండు కళ్లూ చాలవు. ప్రసిద్ధి చెందిన కోటప్పకొండ ప్రభల జాతర పూర్తయింది. తిరిగి వెళ్లే క్రమంలో నిధి వద్ద అపశృతి చోటుచేసుకుంది. చిలకలూరిపేట మండలం మద్దిరాల విద్యుత్ ప్రభను తీసుకెళ్తుండగా.. ప్రభ బండి చక్రం గుంతలో పడిపోయింది. దీంతో ప్రభ ఒరిగి చక్రాలతో సహా లేచి పక్కకు పడిపోయింది. ఆ సమయంలో ప్రభ పక్కన ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

ఆదివారం రాత్రి జాతర పూర్తవ్వగా.. సోమవారం ఉదయం 9-11 గంటల్లోగా ప్రభలను విద్యుత్ గ్రిడ్ దాటించాల్సి ఉంటుంది. నిర్వాహకులు రాత్రివేళలో అలసిపోవడంతో.. తిరుగుపయనంలో తాళ్లను సరిగ్గా పట్టులేకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రభను ఇనుపకడ్డీలతో చేయడంతో దానిని పైకి లేపి తీసుకెళ్లాలన్నా కష్టంగా ఉండటంతో.. ప్రభను బండి నుంచి విడదీసి గ్రామానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఘనంగా కెసిఆర్ జన్మదినోత్సవాలు

- రైతన్నల మొహంలో చిరునవ్వే లక్ష్యం
- బీడు బడిన భూములను సస్యశ్యామలం చేసిన ధీరుడు
- తెలంగాణ ఆడపడుచు లకు మేన మామ
- జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు





తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రములో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదినాన్ని పూరస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు, అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాజకీయ చరిత్రను 'కేసీఆర్‌కు ముందు.. కేసీఆర్ తర్వాత' అని విభజించవచ్చు అన్నారు,ఫిబ్రవరి 17న జన్మించిన ఆయన, కేవలం ఒక నాయకుడిగానే కాకుండా, ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసిన 'ధృవతార'గా నిలిచారు అన్నారు,2001లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి, కేవలం తెలంగాణ సాధనే లక్ష్యంగా తెరాస (తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీని స్థాపించినప్పుడు చాలామంది పెదవి విరిచారు. కానీ, తన మాటకారి తనంతో, అద్భుతమైన రాజకీయ చతురతతో గల్లీ నుండి ఢిల్లీ దాకా తెలంగాణ వాణిని వినిపించారు. 2009లో ఆయన చేపట్టిన "ఆమరణ నిరాహార దీక్ష" భారత ప్రభుత్వాన్ని కదిలించి, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన వచ్చేలా చేసింది అన్నారు,2014లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఒక కొత్త రాష్ట్రానికి పునాదులు వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకంగా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణను 'కోటి ఎకరాల మాగాణం'గా మార్చే ప్రయత్నం చేశారు అన్నారు, బీడు బడిన భూములను పచ్చని మాగానం చేసిన ధీరుడు మన కేసీఆర్, రైతన్నల మొహంలో చిరునవ్వే లక్ష్యమని, రైతు బాగుంటే రాష్ట్రం దేశం బాగుంటుందని,దేశంలోనే తొలిసారిగా రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టారు, ఇది తర్వాత దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు ఆదర్శమైంది అన్నారు, రాష్ట్రంలో ఆడపడుచులకు ఒక మేనమామగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి పెళ్లికి ఆర్థిక సాయం చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు,ప్రతి ఇంటికి నల్లా ద్వారా సురక్షితమైన తాగునీరు అందించే అద్భుతమైన పథకం మిషన్ భగీరథ.అన్నారు,హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా మార్చడంలో, టీ-హబ్ వంటి వేదికలను నిర్మించడంలో ఆయన కృషి అమోఘం.కేసీఆర్ అంటే మొదట గుర్తుకు వచ్చేది ఆయన భాష. తెలంగాణ యాసలోని తీయదనాన్ని, ఘాటును మేళవించి ఆయన చేసే ప్రసంగాలు కోట్లాది మందిని ఉర్రూతలూగించాయి అన్నారు,సాహిత్యం, చరిత్ర మరియు వేదాలపై ఆయనకున్న పట్టు ఆయనను ఇతర రాజకీయ నాయకుల కంటే భిన్నంగా నిలబెడుతుంది అన్నారు, ప్రస్తుతం ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పటికీ, తెలంగాణ రాజకీయాలలో ఆయన ప్రభావం తగ్గలేదు. మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, పదేళ్ల ముఖ్యమంత్రిగా ఆయన వేసిన ముద్ర చెరిగిపోనిది అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ స్ జిల్లా నాయకులు గుగులోత్ రాంబాబు, గుగులోత్ రవీందర్, కౌన్సిలర్ బోడ భాస్కర్,గంట్ల మహిపాల్ రెడ్డి,లతీఫ్,గంధసిరి కృష్ణ,మునిష్,రవి నాయక్,మాజీ కౌన్సిలర్ వెంకన్న, లునవత్ వెంకన్న, పేపర్ శ్రీనివాస్, గోల్కొండ వెంకన్న,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## - వృద్ధాశ్రమం లో పండ్లు, అన్నదానం





తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి 17, ఖమ్మం జిల్లా : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పువ్వాడ అజయ్ కుమార్ గారి నాయకత్వంలో ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. అజయ్ కుమార్ గారి ఆదేశాల ప్రకారం ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి హాజరై కేసీఆర్ జన్మదిన కేకును కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు, పార్టీ కార్యకర్తలకు పంచారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్ రావు పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, ఆరో డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి,23వ డివిజన్ కార్పొరేటర్ మాగబుల్,బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్ నాయక్, రఘునాధపాలెం మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్, రఘునాధపాలెం మండల నాయకులు పిన్ని కోటేశ్వరరావు, మెంటం రామారావు, నగర యువజన విభాగం త్రీ టౌన్ అధ్యక్షులు మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి సకిన, మహిళా విభాగం నాయకురాలు కొల్లు పద్మ,బీసీ సెల్ నాయకులు వీరేంద్ర గౌడ్, యువజన విభాగం నాయకులు కొమ్ము విజేత,తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి ఘటనపై హోం మంత్రి అనిత సీరియస్



ఏపీ న్యూస్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మదనపల్లిలో జరిగిన దారుణ ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరమని పేర్కొంటూ, బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు వెల్లడించారు. ఘటనకు సంబంధించి ముందుగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియాలో తనను ట్యాగ్ చేశారని అనిత తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రాథమిక విచారణలో ముద్దాయి డ్రగ్స్ లేదా గంజాయి సేవించలేదని, అయితే మితిమీరిన మద్యం సేవించినట్లు గుర్తించామని వెల్లడించారు. మొదట బాలిక అదృశ్యమై ఉండవచ్చని అనుకున్నామని, కానీ స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు విచారణ చేపట్టి బాలిక మృతదేహాన్ని ఆమె ఇంటి ఎదురుగా గుర్తించారని తెలిపారు.

నిందితుడిని తమకు అప్పగించాలని స్థానికులు ఆందోళనకు దిగారని హోంమంత్రి చెప్పారు. అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండటంతో, విచారణకు ఆటంకం కలగకుండా బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టంకి, నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అతడు బెయిల్‌పై బయటకు రాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇటువంటి ఘటనలపై తమ ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తోందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

కాగా, మదనపల్లిలో చిన్నారి హత్య కేసు ఉద్రిక్తతకు దారి తీసింది. చిన్నారి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తీసుకెళ్లేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలను స్థానికులు అడ్డుకుంటూ ఆందోళనకు దిగారు. నిందితుడిని తమకు అప్పగించాలని, లేకపోతే ఎన్‌కౌంటర్ చేయాలంటూ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఎస్పీ సహా ఇతర పోలీసు అధికారులు స్థానికులతో చర్చలు జరిపారు.. ఆందోళన కారణంగా చెన్నై-ముంబై జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని కచ్చితంగా కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేస్తామంటూ కడప ఎస్పీ విశ్వనాథ్ స్థానికులకు వివరించే ప్రయత్నం చేస్తున్న స్థానికులు ఆందోళన విరమించక పోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# జేఈఈ మెయిన్స్ లో ఏపీ విద్యార్థుల హవా

## గర్వంగా ఉందన్న నారా లోకేశ్



ఏపీ న్యూస్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఏపీ విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తాచాటారు. దేశంలో 12 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోర్ సాధించగా.. వారిలో ఏపీ నుంచి ఇద్దరు విద్యార్థులు ఉన్నారు. విజయవాడ శ్రీచైతన్య క్యాంపస్ లో చదువుతున్న వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన పసల మోహిత్ 300/300 మార్కులు సాధించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. రెండోవిడత పరీక్షల తర్వాత విడుదలయ్యే ఫైనల్ ర్యాంకుల్లో మోహిత్ టాప్ ర్యాంకును సొంతం చేసుకుంటాడని అధ్యాపకులు భావిస్తున్నారు. తిరుపతికి చెందిన నరేంద్రబాబుగారి మహిత్ 100 పర్సంటైల్ సాధించడం విశేషం. ఎస్సీ కేటగిరీలో దేవ శ్రీవేద్ టాపర్ గా నిలిచాడు. రాష్ట్రానికి చెందిన విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ మార్కులు సాధించడం ఎంతో గర్వంగా ఉందంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా అభినందించారు. "జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటడం గర్వకారణం. దేశవ్యాప్తంగా కేవలం 12 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా, అందులో మన రాష్ట్రానికి చెందిన నరేంద్ర బాబు గారి మహిత్, పసల మోహిత్ అత్యున్నత ప్రతిభ కనబరచడం అభినందనీయం. కఠోర శ్రమ, క్రమశిక్షణతో జాతీయ స్థాయిలో రాష్ట్ర కీర్తిని దశదిశలా చాటిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు." అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# చిన్న పత్రికలపై ప్రభుత్వ వివక్షకు నిరసనగా

## -సమాచార భవన్ వద్ద పాత్రికేయుల ఆందోళన






తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 17: కేంద్ర ప్రభుత్వ సంస్థలైన భారత పత్రికల నమోదు కార్యాలయం, భారత ప్రధాన పత్రికల నమోదు సంస్థ గుర్తింపు కలిగిన చిన్న, మధ్య తరహా పత్రికలకు గుర్తింపు కార్డులు ఇవ్వకుండా, ప్రభుత్వ జాబితాలో చేర్చకుండా వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ మంగళవారం పాత్రికేయులు ఆందోళన చేపట్టారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఈ నిరసన కార్యక్రమం జరిగింది.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ పిలుపు మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ర్యాలీగా వచ్చిన వారు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట దాదాపు రెండు గంటల పాటు బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర సమన్వయకర్త మామిడి సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం 44 వేలకుపైగా గుర్తింపు కార్డులు ఇస్తామని ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ జాబితాలో ఉన్న కొద్ది పత్రికలు, దూరదర్శిని మార్గాలకే పరిమితం చేస్తోందని విమర్శించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ప్రచార పరిమాణం ఆధారంగా గుర్తింపు కార్డులు ఇచ్చేవారని, తెలంగాణ వచ్చిన తర్వాత ఆ విధానాన్ని విస్మరించి నిబంధనల పేరుతో చిన్న పత్రికలను అణగదొక్కుతున్నారని అన్నారు. పాత్రికేయులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన పాలకులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే వివక్ష కొనసాగుతోందని ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి గుర్తింపు ఉన్న ప్రతి పత్రికకు గతంలా గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జాబితాతో సంబంధం లేకుండా కనీసం నెలకు ఒక ప్రకటన ఇవ్వాలని, ముద్రణశాల స్థాపనకు భూమి మరియు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. పాత్రికేయులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత రవాణా సంస్థ బస్సు ప్రయాణ పత్రం, ఆరోగ్య కార్డులు, భీమా సౌకర్యాలు కల్పించాలని కూడా డిమాండ్ చేశారు.ఈ నిరసనలో రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు. అనంతరం సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ సంయుక్త సంచాలకుడు జగన్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

## టీ20 ప్రపంచకప్‌లో యువ్‌రాజ్ సమ్రా సరికొత్త రికార్డు..
## న్యూజిలాండ్‌పై విధ్వంసకర సెంచరీ




స్పోర్ట్స్ న్యూస్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 ప్రపంచకప్‌లో కెనడ బ్యాటర్ న్యూజిలాండ్‌పై విధ్వంసకర సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్ గ్రూప్-డి మ్యాచులో కెనడా బ్యాటర్ యువ్‌రాజ్ సమ్రా ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. కేవలం 58 బంతుల్లోనే తన కెరీర్‌లో తొలి అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేసిన యువ్‌రాజ్, ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కుడిగా (19 ఏళ్ల) చరిత్ర సృష్టించారు. అంతకుముందు ఈ రికార్డు పాకిస్థాన్ బ్యాటర్ అహ్మద్ షెహజాద్ (22 ఏళ్ల) పేరిట ఉండేది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ఆయన 65 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో 110 పరుగులు చేసి పెవిలియన్ చేరారు.

ఈ మ్యాచులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కెనడా, యువ్‌రాజ్ సమ్రా మెరుపు ఇన్నింగ్స్‌తో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగుల భారీ స్కోరు సాధించింది. కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా 36 పరుగులు చేసి యువ్‌రాజ్‌కు చక్కని సహకారం అందించారు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఒక అసోసియేట్ దేశానికి చెందిన బ్యాటర్ సెంచరీ చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ 2 వికెట్లు పడగొట్టారు. ప్రస్తుతం 174 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్.. ఈ లక్ష్యాన్ని ఛేదించి సూపర్-8 రేసులో నిలవాలని చూస్తోంది. అదే సమయంలో ఈ భారీ

## ఇమ్రాన్ ఖాన్ కు తీవ్ర అనారోగ్యం.. కపిల్ దేవ్, గవాస్కర్ రిక్వెస్ట్



స్పోర్ట్స్ న్యూస్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): పాకిస్తాన్ మాజీ ప్రధాని, పాక్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ రావల్పిండి జైల్లో తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న ఫోటో ఒకటి మీడియాలో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇమ్రాన్ అనారోగ్యంపై అంతర్జాతీయంగా చర్చ జరుగుతోంది. ఇమ్రాన్ కు సరైన వైద్యం అందించాలని పాకిస్తాన్ ప్రభుత్వానికి వినతులు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు భారత మాజీ కెప్టెన్లు కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్ తో పాటు ప్రపంచంలోని 14 మంది ప్రసిద్ధ మాజీ క్రికెట్ కెప్టెన్లు కలిసి పాకిస్తాన్ ప్రభుత్వానికి, ప్రధాని షెహబాజ్ షరీఫ్ కు ఒక ఓపెన్ లెటర్ అందజేశారు. ఈ లేఖలో పాకిస్తాన్ మాజీ ప్రధాని, వరల్డ్ కప్ విజేత కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఇమ్రాన్ కు తీవ్ర అనారోగ్యం

73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ ఆగస్టు 2023 నుంచి రావల్పిండి లోని అడియాలా జైలులో అనేక కేసులపై శిక్ష అనుభవిస్తున్నారు. ఇటీవలి రిపోర్టుల ప్రకారం.. ఆయన కుడి కంట దృష్టి పూర్తిగా తగ్గిపోయిందని సమాచారం. అక్టోబర్ నుంచి బ్లర్ విజన్, హేజీ విజన్ సమస్యలు మొదలయ్యాయి. జనవరి చివర్లో కంటిలో బ్లడ్ క్లాట్ తొలగించేందుకు శస్త్రచికిత్స చేశారు. అయితే సర్జరీ అనంతరం సరైన వైద్యం అందడం లేదని ఆయన కుటుంబం, పార్టీ ఆరోపిస్తోంది. సుప్రీంకోర్టు నియమించిన న్యాయవాది తన రిపోర్టులో కుడి కంటిలో దృష్టి పూర్తిగా పోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ బోర్డు మాత్రం పరిస్థితి మెరుగుపడిందని తెలిపింది. కాగా ఇమ్రాన్ అనారోగ్యంపై పాక్ సుప్రీంకోర్టు మరోసారి స్పందించి.. తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేయగా.. ప్రత్యేక వైద్య బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

పాక్ కు మాజీ కెప్టెన్ల లేఖ

ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, న్యూజిలాండ్, భారత్ తదితర దేశాల మాజీ కెప్టెన్లు గ్రెగ్ చాపెల్ నేతృత్వంలో పాకిస్తాన్ ప్రభుత్వానికి సంతకాలతో కూడిన లేఖ అందించారు. సంతకం చేసిన వారిలో సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, గ్రెగ్ చాపెల్, ఇయాన్ చాపెల్, అలన్ బోర్డర్, స్టీవ్ వా, క్లైవ్ లాయిడ్, డేవిడ్ గవర్, నాసర్ హుస్సేన్, మైక్ బ్రియర్లీ, జాన్ రైట్, బెలిండా క్లార్క్, కిమ్ హ్యూజెస్ వంటి ప్రముఖులు ఉన్నారు.

లేఖలో ఏముంది?

కాగా ఈ లేఖలో ప్రధానంగా నాలుగు అంశాలు ప్రస్తావించినట్టు సమాచారం. ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై ముఖ్యంగా దృష్టి సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. ఆయనకు తక్షణమే ఎంపిక చేసిన స్పెషలిస్ట్ వైద్యులతో చికిత్స కల్పించాలని డిమాండ్ చేసారు. అలాగే దేశ మాజీ ప్రధాని, దేశానికి వరల్డ్ కప్ సాధించి పెట్టిన మాజీ కెప్టెన్ కు ఇవ్వాల్సిన గౌరవంతో, మానవ హక్కులను కాపాడుతూ వ్యవహరించాలనే విజ్ఞప్తి చేశారు. అంతేకాదు ఆయన జైలు పరిస్థితులపై కూడా ఆందోళన వ్యక్తం చేసారు. ఇమ్రాన్ ను ఒంటరి గదిలో కాకుండా.. ఒక రాజకీయ ఖైదీగా చూడాలని, కుటుంబ సభ్యులను కలిసేందుకు అనుమతివ్వాలని విన్నవించారు. అయితే భారత్ - పాకిస్తాన్ మధ్య సయోధ్య లేకపోయినా.. ఇది రెండు దేశాల మధ్య వ్యవహారంలా కాకుండా క్రికెట్ ప్రపంచానికి చెందిన ఒక గొప్ప వ్యక్తికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవడమేనని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## తిరుమల శ్రీవారిని సేవలో టీ20 అమెరికా క్రికెట్ జట్టు



స్పోర్ట్స్ న్యూస్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 అమెరికా క్రికెట్ జట్టు సభ్యులు మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. జట్టులోని భారత సంతతి ప్లేయర్లు శ్రీవారిసేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ మోనాంక్ పటేల్ మాట్లాడుతూ.. స్వామివారి దర్శనం చాలా బాగా జరిగిందని తెలిపారు. ఆలయ ప్రాంగణం, పరిసరాలు చాలా పరిశుభ్రంగా ఉన్నాయన్నారు. స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించిన ఐసీసీ, బీసీసీఐ, ఏపీ క్రికెట్ అసోసియేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా.. ఈ జట్టులో ఉన్న సభ్యుల్లో ఒకరు తెలుగు కుర్రాడే. సాయితేజ తండ్రి నాగేశ్వర్ రెడ్డి స్వస్థలం నంద్యాలజిల్లాలోని కోవెలకుంట్ల మండలం కమలాపురి గ్రామం. ఉద్యోగరీత్యా అమెరికాలో సెటిలవ్వడంతో సాయితేజ అక్కడే పుట్టి పెరిగాడు. ఢిల్లీకి చెందిన మిలింద్ కుమార్, మహారాష్ట్రకు చెందిన శుభమ్ రంజా, గుజరాత్ కు చెందిన మోనాంక్ పటేల్ (కెప్టెన్), ముంబైకు చెందిన హర్మీత్ సింగ్, సౌరభ్ నేత్రావల్కర్, కర్ణాటక మూలాలున్న సంజయ్ కృష్ణమూర్తి ఈ జట్టులో ఉన్నారు.

భక్తుల రద్దీ సాధారణం

నేడు తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. 13 కంపార్టుమెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 8 గంటలు, దివ్యదర్శనం, సర్వదర్శనం టోకెన్లు ఉన్న భక్తులకు 3-5 గంటల్లో స్వామివారి దర్శనభాగ్యం కలుగుతుందని టీటీడీ తెలిపింది. అలాగే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2-3 గంటలు పడుతుందని పేర్కొంది. సోమవారం 73,776 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా.. 23,291 మంది భక్తులు తలనీలాల మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి హుండీ ఆదాయం రూ. 4.42 కోట్లు వచ్చినట్లు పేర్కొంది.

## టీ20 ప్రపంచకప్ నుంచి ఆస్ట్రేలియా ఔట్




స్పోర్ట్స్ న్యూస్, 17 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 ప్రపంచకప్ చరిత్రలో సంచలనం చోటుచేసుకుంది. తొలిసారి గ్రూప్ దశ నుంచి ఆస్ట్రేలియా జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జింబాబ్వే, ఐర్లాండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ఆ రెండు జట్లకు చెరో పాయింట్ లభించింది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో జింబాబ్వే జట్టు రెండింట్లో విజయం సాధించింది. మరోవైపు ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో ఆస్ట్రేలియా ఒకే ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించింది. దీంతో కనీసం సూపర్-8కి చేరకుండానే ఈసారి ఆస్ట్రేలియా జట్టు ఇంటి ముఖం పట్టింది.

సూపర్-8కి చేరిన జట్లు :

ఆడిన మూడు మ్యాచులూ గెలిచిన భారత్ ఇప్పటికే సూపర్ 8కి క్వాలిఫై అయింది. గ్రూప్ దశలో మూడుకు మూడు మ్యాచ్‌లు గెలిచిన శ్రీలంక సూపర్ 8కి అర్హత సాధించింది. గ్రూప్ సీలో మూడింట మూడు మ్యాచ్‌లు నెగ్గి వెస్టిండీస్, నాలుగులో మూడు నెగ్గిన ఇంగ్లాండ్ సూపర్ 8కి క్వాలిఫై అయ్యాయి. గ్రూప్ డి లో మూడు మ్యాచ్‌లూ నెగ్గిన దక్షిణాఫ్రికా సూపర్ 8కి క్వాలిఫై అయింది. టోర్నీ నుంచి నేపాల్, ఇటలీ, స్కాట్లాండ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ, కెనడా జట్లు టోర్నీ నుంచి ఎలిమినేట్ అయిపోయాయి.


# సినిమా న్యూస్



# ప్రభాస్‌కు దాని గురించి ఏం తెలియదు

ఒకప్పుడు టాలీవుడ్‌లో గోల్డెన్ లెగ్‌గా వెలిగిపోయిన టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే, వరుస ప్లాపులతో కాస్త వెనకబడినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ హాట్ టాపిక్‌గానే ఉంటోంది. నిత్యం వార్తల్లో నిలుస్తోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజా, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. ప్రభాస్ అభిమానులు ఆమెపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజా ఇంటర్వ్యూలో పూజా హెగ్డేకు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. "సోషల్ మీడియా వాడకం అస్సలు తెలియని లేదా చాలా తక్కువగా వాడే స్టార్ హీరో ఎవరు?" అని అడగ్గా.. పూజా ఏమాత్రం తడబడకుండా ప్రభాస్ అని చెప్పేసింది.

అంతటితో ఆగకుండా.. "నిజం చెప్పాలంటే ప్రభాస్‌కు సోషల్ మీడియా గురించి ఏమీ తెలియదు. ఆయన అకౌంట్స్ అన్నీ ఒక టీమ్ చూసుకుంటుంది. ఆయన ఎప్పుడూ అందులో యాక్టివ్‌గా ఉండడు. నేను చూసిన ఎంతోమంది స్టార్స్‌లో అతను సోషల్ మీడియాని తక్కువ వాడతారు" అంటూ నవ్వేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




దీంతో అది చూసిన ప్రభాస్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ మొదలుపెట్టారు. మా డార్లింగ్‌కు సోషల్ మీడియా తెలియకపోవడం ఏంటి? ఆయనకు హడావుడి చేయడం ఇష్టం ఉండదు అంతే అంటూ కౌంటర్లు ఇస్తున్నారు. మరికొందరైతే.. నీకు వరుసగా ప్లాపులు వస్తున్నాయి కాబట్టే.. మా హీరో పేరు వాడుకుని వార్తల్లో ఉండాలని చూస్తున్నావా? అంటూ ఘాటుగా విమర్శిస్తున్నారు.

నెట్టింట పూజా హెగ్డేను టార్గెట్ చేస్తూ ట్రోల్స్ వస్తున్నాయి. కాగా.. ప్రభాస్ సినిమాల విషయానికొస్తే.. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' అంటూ ఖాకీ దుస్తులు తొడుగుతున్నాడు, మరోవైపు హను రాఘవపూడితో 'ఫౌజీ' లో యుద్ధం చేస్తున్నాడు. 'కల్కి-2', 'సలార్-2' వంటి భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నాడు. ఇలాంటి టైమ్‌లో 'రాధే శ్యామ్' సినిమాలో తనతో నటించిన పూజా.. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. పూజా సరదాగా అన్నప్పటికీ, డార్లింగ్ ఫ్యాన్స్ మాత్రం ఆమెను వదిలేలా కనిపించడం లేదు!

# నువ్వు హీరోవా అని
## అందరి ముందు అవమానించారు



టాలీవుడ్‌లో ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా, కేవలం ప్రతిభతో ఎదిగిన హీరోలలో సుహాస్ ఒకరు. 'కలర్ ఫొటో' సినిమాతో నేషనల్ అవార్డ్ అందుకుని ప్రామిసింగ్ హీరోగా పేరు తెచ్చుకున్న సుహాస్, త్వరలో 'హే బలవంత్' సినిమాతో ఫిబ్రవరి 20న థియేటర్లలోకి రాబోతున్నాడు. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్లలో సుహాస్ ఒక చేదు జ్ఞాపకాన్ని పంచుకున్నారు. తన కలర్ గురించి ఒక రిపోర్టర్ చేసిన కామెంట్ తనను ఎంతగానో హర్ట్ చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవల నటుడు సత్యం రాజేష్‌తో జరిగిన ఒక ఇంటర్వ్యూలో సుహాస్ గతంలో జరిగిన ఒక ఇన్సిడెంట్‌ను గుర్తు చేసుకున్నారు. " నిన్ను ఎవరో వేదికపైనే.. అసలు నువ్వు హీరోవా అని అందరిముందే అడిగారు కదా .. అప్పుడు నువ్వు హర్ట్ అయ్యావా?" అని సత్యం రాజేష్ ప్రశ్నించగా.. దానికి సుహాస్ బదులిస్తూ.. "నిజానికి ఆ ప్రశ్న నన్ను మొదట్లో చాలా బాధించింది.

కానీ ఆ తర్వాత.. సరేలే, ఇలాంటి ప్రశ్నలు అందరినీ అడగలేరు కదా అని నన్ను నేను సమాధాన పరుచుకున్నాను" అంటూ ఎమోషనల్ అయ్యాడు. సాధారణ వ్యక్తి ఇండస్ట్రీలో ఎదిగేటప్పుడు ఇలాంటి విమర్శలు ఎదురవ్వడం సహజమని, వాటిని దాటుకుని ముందుకు సాగడమే తన లక్ష్యమని సుహాస్ చెప్పారు. బాహ్య రూపం కంటే నటన మీద, కథ మీద తనకు నమ్మకం ఎక్కువని ఆయన స్పష్టం చేశాడు. సుహాస్ మాటలకు సత్యం రాజేష్ స్పందిస్తూ.. "నువ్వు యూట్యూబ్ రోజుల్లోనే స్టార్ ఇమేజ్ తెచ్చుకున్నావు, నిన్ను ఎవరూ జడ్జ్ చేయలేరు" అంటూ ప్రశంసించాడు. తన ప్రయాణం ఎంతో మంది యువ నటులకు స్ఫూర్తినిస్తుందని, ప్రేక్షకులే తన బలమని సుహాస్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# ది ప్యారడైజ్ ఫస్ట్ సింగిల్ విడుదల తేదీ

నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్'లో హీరోగా నటిస్తున్నాడు. మోహన్ బాబు, సంపూర్ణేష్ బాబు, సోనాలి కులకర్ణి ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి అనుదీప్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నాడు. సుధాకర్ చెరుకూరి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ మూవీని నిర్మిస్తున్నాడు. ఆగస్టు 21వ తేదీన ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో తాజాగా ఈ మూవీ మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన మొదటి సింగిల్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు.

'ఆయా షేర్' అంటూ సాగే ఈ మూవీలోని ఫస్ట్ సింగిల్ ను ఫిబ్రవరి 24వ తేదీన విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అనిరుద్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్న మూవీ కావడం, ఫుల్ మాస్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రం రూపొందుతూ ఉండడంతో ఈ ఆల్బమ్ పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. దానితో ఈ మొదటి సింగిల్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుందని, ముఖ్యంగా యూత్ ను చాలా బాగా అలరిస్తుందని మూవీ యూనిట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# కాపీరైట్ పోరులో ఇళయరాజాకు ఎదురుదెబ్బ

## 134 సినిమాల సంగీతంపై ఢిల్లీ హైకోర్టు ఆంక్షలు




134 సినిమాల సంగీతంపై కోర్టు ఆంక్షలు విధించింది. తన సంగీతానికి సంబంధించి రాయల్టీ, పేటెంట్ హక్కుల కోసం నిర్మాతలు, మ్యూజిక్ కంపెనీలపై న్యాయపోరాటం చేసిన ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు ఇప్పుడు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన కంపోజ్ చేసిన దాదాపు 134 సినిమాల సౌండ్ రికార్డింగ్స్, మ్యూజిక్ వాడకంపై న్యాయస్థానం తాత్కాలికంగా ఆంక్షలు విధించింది. సరిగమ మ్యూజిక్ సంస్థ వద్ద ఆయా సినిమాల సంగీత హక్కులు ఉన్నాయని, ఇళయరాజా వాటిని డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో అప్‌లోడ్ చేయడంపై సదరు సంస్థ కోర్టును ఆశ్రయించడంతో ఈ పరిణామం చోటు చేసుకుంది.

నిజానికి గత కొంతకాలంగా తమిళ చిత్రాల కాపీరైట్ హక్కుల విషయంలో ఇళయరాజా, నిర్మాణ సంస్థల మధ్య తీవ్రస్థాయిలో పోరు నడుస్తోంది. తాను సృష్టించిన సంగీతంపై పూర్తి హక్కులు తనకే ఉంటాయని ఆయన వాదిస్తుండగా, తాము పెట్టుబడి పెట్టినందున ఆ హక్కులు తమకే దక్కుతాయని నిర్మాతలు వాదిస్తున్నారు. ఇప్పుడు తాజాగా సరిగమ సంస్థకు అనుకూలంగా కోర్టు ఆదేశాలు రావడంతో, డిజిటల్ మాధ్యమాల్లో ఆయన పాత సూపర్ హిట్ సాంగ్స్ వాడకంపై సందిగ్ధత నెలకొంది. ఇప్పటికే ఒక తమిళ పాట కాపీరైట్ విషయంలో వీరి మధ్య వివాదం కొనసాగుతుండగానే, తాజా తీర్పు ఇళయరాజాకు పెద్ద షాక్‌గానే పరిగణించవచ్చు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.